పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# ప్రజా దర్బార్ లో 87 అర్జీలు స్వీకరణ



**చీరాల, పెన్ పవర్, జూన్ 06**

చీరాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండయ్య కుమారుడు టిడిపి యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పాల్గొని సమస్యలపై వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తం 87 అర్జీలు వచ్చినట్లు అమర్నాథ్ చెప్పారు. వాటిని ఆయా శాఖల అధికారులకు బదలాయించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ కౌతరపు జనార్ధన్ , గంజి పురుషోత్తం , యర్ర శివ నాగమల్లేశ్వరి, కారంపూడి పద్మిని , ప్రసన్న, బిజెపి చంద్ర, మరియు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యార్థికి ప్రతిభ అవార్డు




**మాచర్ల జూన్ 06 ( పెన్ పవర్ న్యూస్)**

మాచర్ల పట్టణంలోని స్థానిక నారాయణ స్కూల్ విద్యార్థిని ఎన్ విజయ శ్రీ సాయి తేజస్విని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డు కి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా

మండల విద్యాశాఖాధికారి అల్లి.సురేష్ గారు – నారాయణ స్కూల్ జిల్లా ఏజీయం లక్ష్మణ్ రెడ్డి పాల్గొని విద్యార్థిని తేజస్విని శాలువాతో సన్మానించి మెమెంటో ను బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి,మండల విద్యాశాఖాధికారి సురేష్, స్కూల్ జిల్లా ఏజీయం లక్ష్మణ్ రెడ్డి, విద్యార్థిని తల్లితండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# త్యాగనిరతికి నిదర్శనం బక్రీద్

**– టిడిపి జిల్లా అధ్యక్షులు బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 6:**

త్యాగనిరతికి మతసామరస్యానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అని తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బావూడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు తెలిపారు. త్యాగం, సహనం రెండూ బక్రీద్ పండగ ఇచ్చే సందేశాలన్నారు. బక్రీద్ పండుగ ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా ముస్లింలందరూ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు రాజశేఖర్ బాబు చెప్పారు.

# అన్నదాతకు చిరు కానుక

**ఉచితంగా 11,400 ధాన్యం కిట్ల కేటాయింపు**

**చిత్తూరు, పెన్ పవర్, జూన్ 06**

సాగు తప్పినా పప్పు, చిరుధాన్యాల సాగు ప్రోత్సహించాలని 'కూటమి' ప్రభుత్వం నిర్ణయించింది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్, రబీ సీజన్లకు కంది విత్తు కిట్లు 7,800, ఉద్దులు 2,800, రాగులు 800 కిట్లు కేటాయించారు. జిల్లాకు మూడు రకాల విత్తన మినీ కిట్ల (ఒక్కోటి 4 కిలోలు) రూపంలో అందజేయనున్నారు. ఏపీ సీడ్స్ తదితర ఏజెన్సీలు నిర్దేశిత లక్ష్యం ప్రకారం మండలాలకు వీటిని సరఫరా చేస్తాయి. ఈ నెలాఖరుకు మినీ కిట్లు రైతులకు అందజేసేందుకు చర్యలు చేపట్టారు. గత వైకాపా పాలనలో కేవలం వేరుసెనగ, కంది రకాలు అరకొరగా అందజేసి వాటినీ వైకాపా నేతలే సొంతం చేసుకునేవారు. విత్తన కిట్ల పంపిణీలో సన్న, చిన్నకారు రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు.

రాగులు: వైకాపా పాలనలో ఒక్క రాగి గింజ ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం రాగుల సాగు విస్తీర్ణం పెంచాలని నిర్ణయించింది. ఖరీఫ్, రబీ సీజన్లకు 800 కిట్లు కేటాయించింది.

కంది: జిల్లాలో ఖరీఫ్‌లో వేరుసెనగలో అంతర పంటతో పాటు 2,500 హెక్టార్లలో సాగు చేస్తారు. దీన్ని పెంచాలన్న లక్ష్యంతో ఉచితంగా 7,800 మినీ కిట్లు అందజేయనున్నారు.

ఉద్దులు: ఉద్ది పంట ఖరీఫ్‌లో తక్కువగా, రబీలో తూర్పు ప్రాంత మండలాల్లో విస్తారంగా సాగు చేస్తారు. జిల్లా వ్యాప్తంగా ఉద్దుల సాగు విస్తరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. 2,800 కిట్లు అందజేయనుంది.

# పీటర్ పాల్ మినిస్ట్రీ వ్యవస్థాపకుల జన్మదిన సందర్భంగా అన్నదానం

## పీటర్ పాల్ మినిస్ట్రీ వ్యవస్థాపకుల జన్మదిన సందర్భంగా అన్నదానం

### కావలిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న క్రైస్తవులు, ప్రజలు













**కావలి, జూన్ 6 (పెన్ పవర్):**

స్థానిక వెంగళరావు నగర్‌లోని పీటర్ పాల్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు దేవరకొండ సుదీర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా క్రైస్తవ బోధకులు, నెల్లూరు జిల్లాతో పాటు కావలి పరిసర ప్రాంతాల నుండి వచ్చిన అనేక మంది నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సుదీర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కావలి పట్టణంలోని బిట్రగుంట ఆదరణ కేంద్రం, బుడమగుంట కాలనీ తదితర ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, క్రైస్తవులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోధకుడు జైపాల్ మాట్లాడుతూ : "ఈ కుటుంబం గత కొంతకాలంగా కావలిలో పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ, ప్రతి ఆదివారం క్రైస్తవులకు బోధనలు అందించే కార్యాచరణ చేపడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోని పేద క్రైస్తవులకూ సేవలందించడం విశేషం," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పా. డేటి థామస్, జగన్, నెల్లూరు నుంచి వచ్చిన అభిమానులు, చర్చ్ పెద్దలు పాల్గొన్నారు. వారు దేవరకొండ సుదీర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, "వారి కుటుంబం దేవుని ఆశీస్సులతో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలన్నదే మా ఆకాంక్ష," అని నిండు మనసుతో ప్రార్థించారు.

# ఘనంగా శ్రీ భూ సమేత స్వయంభు చెన్నకేశవ స్వామి పున ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన - కాగిత దంపతులు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 06:**

శ్రీ భూ సమేత స్వయంభూ చెన్నకేశవస్వామి ఆలయంలో భక్తుల మధ్య ఘనంగా జరిగిన పునః ప్రతిష్ఠా మహోత్సవం పెడన నియోజకవర్గం గూడూరు మండలం తరకటూరు గ్రామంలో శ్రీ భూ సమేత స్వయంభూ చెన్నకేశవస్వామి ఆలయం ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ వారి సతీమణి కాగిత శిరీష స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనంతో ఆధ్యాత్మికానందాన్ని పొందారు. పూజారులు వేద మంత్రోచ్ఛారణలతో శోభాయమానంగా ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. శోభాయాత్ర, అన్నదాన కార్యక్రమాలు భక్తుల హృదయాలను గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శ్రీవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు..

**14 కౌంటర్ల ద్వారా టోకెన్ల జారీ**



**తిరుపతి, పెన్ పవర్, జూన్ 06**

తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. తిరుపతిలోని అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో శ్రీవారి భక్తులకు ఉచితంగా అందజేసే ఎస్ఎస్‌డీ (స్లాటెడ్ సర్వ దర్శన్) టోకెన్ల జారీకి ఉన్న 10 కౌంటర్లతో పాటు అదనంగా మరో నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేశారు. మొత్తంగా 14 కౌంటర్లు అందుబాటులో తీసుకొచ్చారు. ఇందులో శ్రీవారిమెట్టు కాలినడక మార్గంలో తిరుమలకు వెళ్లే భక్తుల కోసం 5 కౌంటర్లను కేటాయించారు. వారికి దివ్యదర్శనం టోకెన్లు శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి అందించారు. మిగిలిన 9 కౌంటర్లలో సర్వదర్శన టోకెన్లు అందజేసే విధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో భక్తులు మధ్యాహ్నం 12 గంటల నుంచే క్యూలైన్లలోకి చేరుకుంటున్నారు. శుక్రవారం వర్షంలో తడుస్తూనే టోకెన్ల కోసం కౌంటర్ల వద్ద భక్తులు వేచి ఉన్నారు. క్యూలైన్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తితిదే అధికారులు చర్యలు తీసుకున్నారు.

# శ్రీ సీతారామ స్వామి వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**కందుకూరు పెన్ పవర్, జూన్ 6**

మండలంలోని కోవూరు పంచాయతీ పరిధిలోని వలేటివారిపాలెం గ్రామంలో ఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో వార్షికోత్సవ మహోత్సవం శుక్రవారం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రఘోషల మధ్య జరిగిన హోమాలు, సీతారామ కల్యాణం కార్యక్రమం భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందిస్తాం అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య , రమణయ్య ఇతర పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో ఆలయ కమిటీ తరపున ఎమ్మెల్యే కి ఘనంగా సత్కారం చేశారు.

# షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డ్స్ 2025 కి ఎంపికైన ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు










**కందుకూరు పెన్ పవర్, జూన్ 6**

పదవతరగతి పరీక్ష ఫలితాలను ఆధారంగా చేసుకుని షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డ్స్ కి కందుకూరు మండల పరిధిలో మొత్తం ఎనిమిది మందిని ఎంపిక చేయగా వారిలో 5 మంది విద్యార్థులు కందుకూరు ఆక్స్ఫర్డ్ విద్యార్థులు ఎంపిక అవడం సంతోషకరమని ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థలు చైర్మన్ ఉన్నం భాస్కరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను, ఉపాధ్యాయులను విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినందించారు.

# రైతు బాంధవుడు మన ఏలూరి

## - మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వ పొగాకు కొనుగోళ్లు

## - అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కు రైతుల జేజేలు









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 06**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చరిత్రలో మొట్టమొదటి సారి మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోళ్లు చేపట్టడం పట్ల పొగాకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ యార్డుల ద్వారా హెచ్ డీ బర్లీ పొగాకు కొనుగోలు చేయాలని పట్టువదలని విక్రమార్కుడిలా రైతుల సమస్యలను ముఖ్యమంత్రి, మంత్రులకు, ఉన్నతాధికారులకు సవివరంగా వివరించి ప్రభుత్వం రాష్ట్రంలో ఏడు మార్కెట్ యార్డుల ద్వారా హెచ్ డీ బర్లీ పొగాకు కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకోవడం వెనుక పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు అవిరళ కృషిని రైతులందరూ వేనోళ్ళ కొనియాడుతున్నారు. కంపెనీలు కొనగా మిగిలిన ఉత్పత్తి ప్రభుత్వం కొంటుందని, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని పర్చూరు, ఇంకొల్లు, మార్టూరు, పెదనందిపాడు, ప్రత్తిపాడు, చిలకలూరిపేట, మద్దిపాడు యార్డుల ద్వారా హెచ్ డి బార్లీ పొగాకును కొనుగోలు చేస్తుందంటే రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఏలూరి కృషి అని రైతులు అంటున్నారు. హెచ్ డీ బర్లీ పొగాకును ఐటీసీ, జీపీఐ సంస్థలు కలిపి 25 మిలియన్ కిలోలు, చిన్న కంపెనీలు 20 మిలియన్ కిలోల చొప్పున కొనాలని, రెండు గ్రేడ్ల రకాలుగా కొనాలని కంపెనీలకు ప్రభుత్వం ఆదేశించింది. ప్రధాన రకాన్ని క్వింటాలుకు రూ.12 వేలకు తగ్గకుండా సేకరించాలని, అసలే డబ్బులు లేక ఆర్థిక కష్టాలలో ఉన్న ప్రభుత్వానికి ఈ పొగాకు నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయటం వల్ల ప్రభుత్వం పై, షుమారు రూ.300 నుంచి రూ.350 కోట్ల పైబడి ఆర్థిక భారం పడనున్న రైతుల శ్రమను గుర్తించి కష్టాలలో ఉన్న రైతాంగానికి, ఒక సామాన్య రైతు బిడ్డగా రైతు కష్టం తెలిసిన వ్యక్తిగా, వారికి అండగా నిలబడి, అండగా నేనున్నానని, రైతాంగానికి భరోసా ఇచ్చిన ఏలూరి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. నాయకులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు, చరిత్ర సృష్టించే వారే చరిత్రలో నిలిచిపోతూ ఉంటారు అందులో రాష్ట్ర చరిత్రలో ఒకరు పర్చూరు చరిత్రలో ఒకరు వారే రైతు సంక్షేమ పక్షపాతి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు.

**రైతుల్లో ఆనందం... సీఎంకు ధన్యవాదాలు...**

తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న పొగాకు రైతులు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడంతో రైతుల్లో ఆనందం వెల్లి విరిసింది. పర్చూరులో రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం రైతుల కోసం తీసుకున్న నిర్ణయం పట్ల కృతజ్ఞతగా పర్చూరులో ప్రదర్శన నిర్వహించారు. బొమ్మల సెంటర్లోని ఎన్టీఆర్ ,అంబేద్కర్ , వంగవీటి రంగా విగ్రహాలకు రైతుల పూలమాల వేశారు. కూటమి ప్రభుత్వం... రైతు ప్రభుత్వం ... జయహో చంద్రబాబు... జై ఏలూరి... అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రైతుల పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతుల పక్షపాతిగా రైతుల కోసం నిరంతరం ఎమ్మెల్యే ఏలూరి కృషి చేస్తున్నారని కొనియాడారు. రైతుల కోసం నల్లబర్లీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించడంలో ఎమ్మెల్యే ఏలూరి కృషి అమోఘం అన్నారు. దేశ చరిత్రలో ప్రభుత్వం నల్ల బర్లీ పొగాకు కొనుగోలు చేసిన దాఖలాలు లేవని, ఎమ్మెల్యే ఏలూరి చొరవతోనే ప్రభుత్వం పొగాకు కొనుగోలుకు రంగంలోకి దిగిందని పేర్కొన్నారు.

# బక్రీద్ విశిష్టత, త్యాగానికి నిదర్శనం



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 6**

ఇస్లామీ కేలండర్ ప్రకారం 12వ నెల యైన జుల్ హజ్జా 10వ తేదీన బక్రీద్ పండుగ జరుపుకొంటారు. ఈ పండుగ 3 రోజుల పాటు జరుపుకుంటారు. ఈ నెలలోనే హజ్ తీర్థయాత్రకు ముస్లీం సోదరులు వెళతారు. ఈ యాత్రకొరకు సౌదీ అరేబియా లోని మక్కా నగరానికి వెళ్ళి మస్జిద్-అల్-హరామ్ లోని కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేస్తారు. ఈ పండుగ రంజాన్ పండుగ జరిగిన 70 రోజుల తరువాత బక్రీద్ జరుపుకుంటారు. అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకొనే పండగ బక్రీద్. ఇస్లాం క్యాలెండర్లోని బక్రీద్ మాసంలో 11వ రోజున ఈ పండగను జరుపుకోవడం ఆనవాయితీ. సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుంచి జనవాళిని జాగృతపరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ భూమండలానికి 80వేల మంది ప్రవక్తల్ని పంపినట్లు ముస్లింల ఆరాధ్యగ్రంథం దివ్యఖురాన్ తెలుపుతోంది . వారిలో ఒకరు ప్రవక్త హజరత్ ఇబ్రహీం. అల్లాహ్‌పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం గడపాలని మానవాళికి బోధిస్తున్న ప్రవక్తల్లోని విశ్వాసాన్ని కూడా గ్రహించేందుకు అల్లాహ్ అనేక పరీక్షలతో పరీక్షించేవారు. ఈ క్రమంలో ప్రవక్త ఇబ్రహీం అనేక పరీక్షల్లో తన విశ్వాసాన్ని నిరూపించినట్లు పవిత్ర ఖురాన్ వివరించింది. ఈ క్రమంలోనే హజరత్ ఇబ్రహీం, ఆయన సతీమణి హాజీరాలకు వారి వృద్ధాప్యంలో అల్లాహ్ వారికి సంతానప్రాప్తి కలిగించారు. లేక లేక కలిగిన తమ కుమారుడు ఇస్మాయిల్‌ను వృద్ధ దంపతులు అల్లారుముద్దుగా పెంచుకుంటున్న తరుణంలో ఒక రోజు రాత్రి ఇబ్రహీం తమ కుమారుడు ఇస్మాయిల్‌ను అల్లాహ్‌పేర బలిదానం చేస్తున్నట్లు కలగంటారు. దీంతో అల్లాహ్ తన కుమారుడిని బలిదానం కోరుకుంటున్నారని గ్రహించిన ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్‌ను బలిదానం (ఖుర్బానీ) ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. తండ్రి అంతరంగాన్ని గమనించిన కుమారుడు ఇస్మాయిల్ కూడా అల్లాహ్ మార్గంలో బలయ్యేందుకు సిద్ధపడ్డారు. బలి ఇచ్చే సమయంలో పుత్రవాత్సల్యం అడ్డువస్తే. తనకు బలి ఇవ్వకుండా తన తండ్రి వెనకడుగు వేస్తే, అల్లాహ్‌తో విశ్వాసఘాతకుడిగా మిగిలి పోకుండా , కళ్లకు గంతలతో తనను బలిఇవ్వమంటూ తండ్రికి సూచిస్తారు. ఆ మేరకు అల్లాహ్ నామస్మరణతో తన కుమారుడిని బలి ఇచ్చేందుకు గొంతుపై కత్తిపెట్టిన క్షణంలో త్యాగ నిరతికి మెచ్చిన అల్లాహ్ ఆఖరు క్షణంలో అల్లాహ్ ఇస్మాయిల్‌ను తప్పించి అదే స్థానంలో ఒక దుంబా (పొట్టేలు) ను ప్రత్యక్ష పరుస్తారు. దీంతో పొట్టేలు గొంతు తెగి అల్లాహ్‌మార్గంలో అది ఖుర్బాన్ అవుతుంది. ఇబ్రాం త్యాగనిరతిని మెచ్చిన అల్లాహ్ ఆరోజు నుంచి ఈదుల్ అజ్ హా (బక్రీద్) పండగరోజున జంతు బలి ఇవ్వాలనీ, ఈ విధానాన్ని ప్రళయం వరకు కొనసాగించాలనీ, నిర్దేశించినట్లు ఇస్లాం చెబుతోంది.

# యోగాతోనే ఆరోగ్యం ఐసిడిఎస్ అంగన్‌వాడీ కేంద్రాల్లో యోగా దినోత్సవం

**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 6**

యోగా తోనే ఆరోగ్యమని మటుకుల అంగన్వాడీ కార్యకర్త సుజాత అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పుల్లల చెరువు మండలం మటుకుల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త సుజాత ఆధ్వర్యంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక, మానసిక రుగ్మతలను యోగ ఆరోగ్యం సాధనతోనే అధిగమించవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ



ప్రతీ రోజూ 30 నిమషాలు సమయమైనా యోగ సాధన చెయ్యాల న్నారు. యోగ సాధన వలన శ్వాసకోస సంబంధిత వ్యాధులతోపాటు, దయాబిటిస్, బ్లడ్ ప్రజర్ మరియు ఇతర వ్యాధులు కూడా నయం అవుతా యన్నారు. మానసిక ఒత్తిడిని తట్టుకొ నేందుకు పిల్లలచేత తప్పనిసరిగా ప్రతీరోజూ యోగా సాధన నువిధిగా చెయ్యాలన్నారు. అంగన్వాడీ కార్యకర్త సుజాత యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో తల్లులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డ్స్ ఎంపికైన శ్రీ సంస్కృతి విద్యార్థి



**కందుకూరు పెన్ పవర్, జూన్ 6**

షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డ్స్ 2025 కి ఎంపికైన కందుకూరు లోని శ్రీ సంస్కృతి స్కూల్ విద్యార్థి కోడూరి జశ్వంత్ రెడ్డి ఎంపిక కావడంపై చైర్మన్ కొంకా చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో కాంపిటేటివ్ పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ అవార్డుకు ఎంపికైన జస్వంత్ రెడ్డికి చైర్మన్ కొంకా చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# పేద ప్రజల కోసం చంద్రా రాజేశ్వరరావు జీవించారు



**ఆర్ సి ఇంచార్జ్ యర్రగొండపాలెం పెనపవర్ జూన్ 6**

పేదల భూముల స్వంతం కోసం, సాగుభూముల హక్కుల కోసం నిరంతరం పోరాడిన చంద్రారాజేశ్వరరావు ప్రజల కోసం జీవించాడని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేవేండ్ల శ్రీనివాస్ అన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమ నేత చంద్ర రాజేశ్వరరావు 111వ జయంతి వేడుకలు స్థానిక సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యునిస్టు పార్టీ కి 9 సార్లు జాతీయ కార్యదర్శి గా పని చేశారన్నారు. పది లక్షల ఎకరాలుపేద రైతులకు భూములు పంచటానికి పోరాటాలు చేశారన్నారు. పేద ప్రజల సమస్యల కోసం అనేక పోరాటాలుచేసి ప్రజల కోసం ఎర్రజెండా పట్టి చివరిశ్వాస వరకు పోరాడారని,ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సభలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, సహాయ కార్యదర్శులు నక్కా తిరుపతయ్య, వై వెంకట శివయ్య, ఏఐటీయూసీ నాయకులు యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో ప్రతిభ విద్యార్థినిని ఘనంగా సన్మానించిన పొదిలి సీఐ వెంకటేశ్వర్లు





**పొదిలి, పెన్ పవర్, జూన్ 6**

పొదిలిలో శుక్రవారం నాడు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ప్రతిభ అవార్డు గ్రహీత విద్యార్థినినీ ఘనంగా సన్మానించారు పొదిలి షేక్ రబ్బాని ముస్కాన్ అనే విద్యార్థిని స్థానిక వివేకానంద జూనియర్ కళాశాలలో చదివి, ఇటీవల వచ్చిన 12వ తరగతి పరీక్ష ఫలితాల్లో 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి ప్రతిభా అవార్డును ఎంపికయింది ఈ విషయం తెలుసుకున్న పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆ విద్యార్థిని రబ్బాని ముస్కాన్ ను తన కార్యాలయానికి పిలిపించి ప్రత్యేకంగా సన్మానించారు అలాగే ఆ విద్యార్థినినీ స్వీటు తినిపించి ప్రత్యేకంగా అభినందించారు అలాగే ప్రస్తుతం రబ్బాని ముస్కాన్ కంప్యూటర్ కోర్స్ నేర్చుకుంటున్నా ఇనిస్ట్యూట్ డైరెక్టర్ జక్కం రేణుక రెడ్డి కూడా విద్యార్థినిని ప్రత్యేకంగా సన్మానించడంతోపాటు అభినందనలు తెలియజేశారు ఈనెల 9వ తేదీన జిల్లా కేంద్రమైన ఒంగోలులో జిల్లా కలెక్టర్ తమీం అన్సా రియా చేతుల మీదుగా రబ్బాని ముస్కాన్ ప్రతిభ అవార్డు అందుకోనున్నది.

# పొదిలిలో బక్రీద్ కోసం ముస్తాబైన ఈద్గా

**మునిసిపల్ కమిషనర్‌కు ముస్లిం నాయకుల కృతజ్ఞతలు**

**పొదిలి, పెన్ పవర్, జూన్ 6**

ఈనెల ఏడవ తేదీ శనివారం నాడు జరగనున్న బక్రీద్ పండగ కోసం పట్టణంలోని ఈద్గా ప్రాంతాన్ని ముస్తాబు చేశారు ప్రతి ఏటా రంజాన్ తోపాటు బక్రీద్ పండుగ రోజు ముస్లింలు ఈద్గా వద్దకు చేరి సామూహిక ప్రార్ధనలు జరుపుతారు ఈ సందర్భంగా పొదిలి నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈద్గా ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచారు దీంతో ముస్లిం నాయకులు కమిషనర్ నారాయణరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావులతోపాటు నగర పంచాయతీ సిబ్బందికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే తన సొంత నిధులు వెచ్చిం చి, ఈద్గా ప్రాంతానికి రంగులు వేయించిన ముళ్ళ బాజీ కరిముల్లాను ముస్లింలు ప్రత్యేకంగా అభినందించారు.



# బాణాల రామయ్య సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగాఎన్నిక

**ఆర్ సి ఇంచార్జ్ యర్రగొండపాలెం పెనపవర్ జూన్ 6**

నూతన సీపీఐ నియోజకవర్గ నూతన కార్యదర్శిగా బాణాల రామయ్య ఎన్నికయ్యారు.సిపిఐ 4వ మహాసభలో ఆయనను పార్టీ కార్యవర్గం ఎన్నుకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్నతనకు, పార్టీ జిల్లా కార్యవర్గం తగిన బాధ్యతను అప్పగించిదనిబాణాల రామయ్య సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగాఎన్నిక యర్రగొండపాలెం నియోజకవర్గ సీపీఐ 4వ మహాసభ జరిగింది. నూతన సీపీఐ నియోజకవర్గ నూతన కార్యదర్శిగా బాణాల రామయ్య ఎన్నికయ్యారు.సిపిఐ 4వ మహాసభలో ఆయనను పార్టీ కార్యవర్గం ఎన్నుకుంది. యర్రగొండపాలెం నియోజకవర్గ కార్యవర్గ సభ్యులుగా దేవుండ్ల శ్రీనివాసులు, కెవి కృష్ణ గౌడ్, టిసిహెచ్ చెన్నయ్య, డి. మల్లికార్జున, పి. తిరుమలయ్య, జి. గురునాథం, ఎం. తిరుపతయ్య, ఎం. సాంబశివరావు, కె. అచ్చయ్య, ఎం. విశ్వరూపాచారి, ఆహ్వానితుగా గుంటూరు శ్రీను ఎన్నికయ్యారు.



**పలు తీర్మానాలు ఆమోదం**

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2వేల కోట్లు సర్దుబాటు చేసి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. టీ5 కాలువను యర్రగొండపాలెం మండలం వీరాయిపాలెం నుండి పుల్లలచెరువు చిన్న ఖండలేరు వరకు పొడిగించాలి. మార్కాపురం కేంద్రంగా జిల్లాను ప్రకటించాలి. యర్రగొండపాలెం ప్రాంతంలో విస్తారంగా పండ్లతోటలు ఉన్నందున యర్రగొండపాలెంలో జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి. త్రిపురాంతకం చెరువును రిజర్వాయర్గా మార్చి సాగర్ జలాల నింపి పశ్చిమ ప్రాంత గ్రామాల దాహార్తిని తీర్చాలి. ముటుకుల సమ్మర్ స్టోరేజ్ని ప్రక్షాళన చేసి పుల్లలచెరువు మండలంలోని 44 గ్రామాల దాహార్తిని తీర్చాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది, తన బాధ్యతను సిద్ధాంతం ప్రకారం ప్రజా సమస్యల కోసం పనిచేస్తానని అన్నారు.యర్రగొండపాలెం నియోజకవర్గ కార్యవర్గ సభ్యులుగా దేవుండ్ల శ్రీనివాసులు, కెవి కృష్ణ గౌడ్, టిసిహెచ్ చెన్నయ్య, డి. మల్లికార్జున, పి. తిరుమలయ్య, జి. గురునాథం, ఎం. తిరుపతయ్య, ఎం. సాంబశివరావు, కె. అచ్చయ్య, ఎం. విశ్వరూపాచారి, ఆహ్వానితుగా గుంటూరు శ్రీను ఎన్నికయ్యారు.

# గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు

**ప్రతిభకన బర్చిన అన్నా తమ్ముళ్ల -విద్యార్థిని విద్యార్థులకు ప్రశంషాపత్రాలు**

**వేసవి విజ్ఞాన తరగతుల పట్ల తల్లిదండ్రుల ప్రశంశల**

**గ్రంథ పాలకురాలు పనితీరును ప్రసన్నకుమారి ని అభినందించిన తల్లుదండ్రులు**



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 6**

గిద్దలూరు లోని శాఖ గ్రంధాలయం లో జరుగుతున్నా వేసవి విజ్ఞాన తరగతుల ముగింపు కార్యక్రమం శుక్రవారం నాడు గ్రంథ పాలకురాలు యన్.. ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈసందర్భంగా ఏర్పాటైన సమావేశంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు విశ్రాంత ఉపాధ్యాయులు బీరం రామిరెడ్డి అధ్యక్షత వహించారు, ముఖ్య అతిథిగా గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారి కావడి వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థులకు ప్రశంసాపత్రాలను పంపిణీ చేశారు. వివిధ పోటీల్లో ఇరువురు అన్నదమ్ములు ఎస్. స్వరూప్ అభిషేక్ ప్రతిభ కనపరిచి ఉత్తమ విద్యార్థులుగా ఎన్నికయ్యారు వ్యాసరచనలో స్వరూప్ చిత్రలేఖనలో సుల్తానా చందరంగంలో లలిత్ క్యారమ్స్ లో స్వాతి మొదటి స్థానం పొందారు. నాట్యంలో. లోహిత. వర్షిత. యశస్విని.లు చేసిన ప్రదర్శనను మెచ్చి పుర ప్రముఖులు గంజి వీరయ్య నగదు బహుమతిని ప్రధానం చేశారు. కోలాటంలో తన్మె.సుల్తానా. సిరి. ప్రణతిల. ప్రదర్శన మెచ్చి శివాపురం ఆంజనేయులు నగదుతో వారిని సత్కరించారుజవిద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వారి తనయులు చేస్తున్న ప్రదర్శనను తిలకించి సంభ్రమాశ్చర్యం లో మునిగిపోయారు.ఈ సందర్భంగా పలువురువక్తలు మాట్లాడుతూ ఈ ఏడాది వేసవి విజ్ఞాన తరగతుల నిర్వహణ భేషుగ్గా ఉన్నాయని , గ్రంథ పాలకురాలు ప్రసన్నకుమారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటీ గౌరవ సలహాదారులు రవీంద్రారెడ్డి జనవిజ్ఞాన వేదిక రాష్ట్రనాయకులు స్వరూప రెడ్డి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు వెంకట రామిరెడ్డి ఉపాధ్యాయులు శివ ప్రసాద్ ,ఫరూఖ్ .నరేంద్ర రెడ్డి.మధు సూదన్. నిత్య సాయి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలు బక్రీదు పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**గోవధ చేయటం సహకరించటం చట్టరీత్యా నేరం.**

**మండల ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన**

**గిద్దలూరు రూరల్ సిఐ రామకోటయ్య, కొమరోలు ఎస్సై నాగరాజు.**

**కొమరోలు పెన్ పవర్ జూన్ 6**

బక్రీద్ పర్వదినాన్ని ముస్లిములు శాంతియుతంగా జరుపుకోవాలని గిద్దలూరు రూరల్ సిఐ జే రామకోటయ్య, కొమరోలు ఎస్సై జే నాగరాజు తెలిపారు. ఈనెల ఏడవ తేదీ శనివారం ముస్లింలు బక్రీదు జరుపుకోనున్నారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని, సిఐ రామకోటయ్య ,ఎస్సై నాగరాజు ముస్లింలకు ముందస్తుగా బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ పండుగ ను, ప్రార్థనలను ప్రశాంత వాతావరణంలో, శాంతియుతంగా జరుపుకోవాలని, ఎలాంటి గొడవలు ,ఘర్షణలకు అవకాశం లేకుండా అల్లా చూపిన మార్గాలను పాటిస్తూ శాంతి సహనం కలిగి పండుకొని చూసిన జరుపుకోవాలని వారు కోరారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ముస్లిం సోదరులు మండల ప్రజలు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. పండుగ సందర్భంగా గోవధ చేయకూడదని గోవధ కు పాల్పడిన వారితో పాటు వారికి సహకరించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. కావున మండలంలోని ముస్లింలకు పోలీస్ శాఖ తరపున బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ బక్రీద్ పండుగను శాంతికుమార్గంలో ప్రశాంతంగా జరుపుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.




మండలంలోని అన్ని ఈద్గాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు తాను ,గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య ప్రత్యేకంగా అన్ని గ్రామాలలో పర్యటించి పర్యవేక్షిస్తామని ఎస్సై నాగరాజు తెలిపారు. పండుగ సందర్భంగా ఘర్షణలు జరిగే అవకాశాలు ఉన్న గ్రామాల సమాచారాన్ని ముందస్తుగా తమకు తెలియజేసి శాంతి భద్రత పరిరక్షణకు సహకరించాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగ పరుచుకోవాలి

**మండల వ్యవసాయ నోడల్ అధికారి మానస**



**పొదిలి, పెన్ పవర్, జూన్ 6**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలని కె, వి, కె, డే మండల నోడల్ అధికారి టి మానస చెప్పారు మండలంలోని ఈగల పాడు, పాములపాడు, గొల్లపల్లి గ్రామాల్లో శుక్రవారం నాడు వికసిత్ కృషి సంకల్పం అభియాన్ లో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మానస మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయపరంగా రైతులకు చేయూత అందించేందుకు వివిధ రకాల పథకాలను అమలు చేస్తుందన్నారు ఆయా పథకాలను అర్హులైన రైతులు వినియోగించుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని మానస సూచించారు భూసార పరీక్షలను ఖరీఫ్ సాగుకు ముందే చేయించుకొని ఖరీఫ్ సీజన్ కు సంసిద్ధం కావాలని ఆమె కోరారు డి పి ఆర్ ప్రధాన శాస్త్రవేత్త యు రాజ్ కుమార్ మాట్లాడుతూ మిత్రమా వ్యవసాయంలో భాగంగా కోళ్ల పెంపకం చేయడం ద్వారా రైతులు ఆర్థికంగా లాభపడాలని సూచించారు ఉద్యానవన అధికారినే బీ ధనలక్ష్మి మాట్లాడుతూ ఉద్యానవన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను వివరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి షేక్ జైనులబ్దిన్ తోపాటు వ్యవసాయ శాఖ సిబ్బంది, పలువురు వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ డయాగ్నోస్టిక్స్ సెంటర్‌ను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 6**

గిద్దలూరు పట్టణం, గాంధీ బొమ్మ సెంటర్ లో చీమల సుబ్బారెడ్డి, డీ. పవన్ కుమార్ , ఎస్. బాలకృష్ణ లు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ ను గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి శుక్రవారం నాడు పూజాది కార్యక్రమంనిర్వహించి ,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధునిక పరికరాలతో ప్రారంభించిన డయాగ్నోస్టిక్స్ సెంటర్ ను పరిశీలించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శానేశావలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, స్థానిక కౌన్సిలర్ లొక్కు రమేష్, పట్టణ నాయకులు ఎలిశెట్టి వెంకటప్ప, కోఆప్షన్ సభ్యులు దమ్మాల జనార్ధన్, వేములపాటి చంటి, జిల్లెల్ల సంపత్ కుమార్ రెడ్డి, పుల్లారెడ్డి, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజ స్థంభ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 6**

గిద్దలూరు మండలం, తిమ్మాపురం గ్రామంలో శ్రీ శ్రీ పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణము విగ్రహా , శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య, వీరాంజనేయ, నాగదేవత, నవగ్రహ, నందీశ్వర శిఖర కలశ ధ్వజ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు అశోకరెడ్డి కి పూర్ణకుంభం భాజభజంత్రీల తో మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అశోకరెడ్డి. ఆలయ లో పూజారి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదా లు స్వీకరించారు వేదపండితులు వేద ఆశీర్వచనములు అందజేసి శేషవస్త్రాన్ని బహుకరించారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య, కంభం జడ్పిటిసి సభ్యులు కొత్తపల్లి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, అంబవరం శ్రీనివాసరెడ్డి, నిమ్మకాయల శేఖర్, తిమ్మాపురం స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






# వినరో భాగ్యము విష్ణు కథ









## అన్నమయ్య సంకీర్తనల ఆలాపనతో భక్తులకు రసానందాన్ని పంచిన వినోద్ కుమార్

- శోభాయమానంగా శ్రీవారి ఊంజల సేవ
- శ్రీవారికి మేల్చాట్ వస్త్రాలను సమర్పించిన బొల్లాపల్లి సుబ్రహ్మణ్య హనుమత్ కిషోర్, ఫణి దీప్తి దంపతులు

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 06**

బ్రహ్మోత్సవాలతో ఒంగోలు నగరిలోని శ్రీగిరిలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. తమ ఆరాధ్య దైవం శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్న భక్తులతో శ్రీగిరి మరో దివ్య తిరుమల క్షేత్రంగా భాసిల్లుతూ ఆధ్యాత్మిక పరిమళాలను వెద జల్లుతున్నది. ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీవారికి అభిషేకంతో పాటు విశేష స్నపన తిరుమంజనం నేత్ర పర్వంగా నిర్వహించారు. ప్రముఖ వైఖానస ఆగమ పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో యాగశాల పూజలు హోమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఒంగోలుకు చెందిన బొల్లాపల్లి సుబ్రహ్మణ్య హనుమత్ కిషోర్, వెంకట పణి దీప్తి దంపతులు శ్రీవారికి మేల్చాట్ వస్త్రాలను సమర్పించారు. వారికి వేద పండితులు అర్చకులు వేద ఆశీర్వచనం అంద చేసారు. సాయంత్రం శ్రీవారి ఊంజల సేవ శోభాయమానంగా జరిగింది. ప్రముఖ గాయకులు శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వి వి ఎస్ వినోద్ కుమార్ పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్య విరచిత " వినరో భాగ్యము విష్ణు కథ" వంటి పలు సంకీర్తనలను మృదు మధురంగా ఆలపించి భక్తులకు ఆధ్యాత్మిక రసానందాన్ని పంచి పెట్టారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ రాజీవ్, ఆలూరు జై శంకర్ తదితరులు గాయకులు వి వి ఎస్ వినోద్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

**7 వ తేదీన జరుగు కార్యక్రమాల వివరాలు:**

శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 7 వ తేదీ శనివారం ఉదయం శ్రీవారికి విశేష స్నపన తిరుమంజనం,. చక్ర స్నానం జరుగుతాయి, సాయంత్రం 6.30 లకు శ్రీవారికి శేష వాహన సేవ నిర్వహిస్తారు, రింద శరణ్య కూచిపూడి డాన్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరుగుతుంది. భక్తులు ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

## కట్టుదిట్టంగా మెగా డీఎస్సీ పరీక్షలు - జిల్లా కలెక్టర్

- బ్రిలియం ట్ సెంటర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలన






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 06**

జిల్లాలో మెగా డిఎస్సి పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నుంచి డిఎస్సి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలులో మెగా డిఎస్సీ పరీక్ష జరుగుతున్న బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. కేంద్రంలో పరీక్ష జరగుతున్న తీరుతెన్నులను ఆమె పరిశీలించారు. అభ్యర్థులకు అక్కడ కల్పించిన వసతులను, పరీక్ష నిర్వహణను, బందోబస్తును పరిశీలించారు. అభ్యర్థులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా అన్ని వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో మెగా డిఎస్సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 8 కేంద్రాల్లో మెగా డిఎస్సీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా పరీక్ష జరుగుతుందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక డిపార్ట్ మెంటల్ అధికారిని నియమించడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ వెంట అర్బన్ తహసీల్దార్ మధుసూదన్ రావు,ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## నేడే ఈద్-ఉల్-అధా



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 6**

గిద్దలూరు మున్సిపాలిటీలో శనివారం రోజున త్యాగాలకు ప్రతిగా నిలిచే ఈద్-ఉల్-అధా బక్రీద్ పండగ ఈద్గాలు ముస్తాబయ్యాయి. ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలకు భారీ సంఖ్యలో ముస్లింలు చేరుకుంటారు. ఈ నేపథ్యంలో ఈద్గాలలో షామియాలు మంచినీటి వసతులు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ శనివారం ఉదయం 9 గంటలకు ఈద్గాలకు నమాజ్ కొరకు చేరుకోవాలని ముస్లిం మత పెద్దలు తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉండే ముస్లింలందరికీ ఈద్-అల్-అదా ప్రధాన పండుగ. ఈ పండుగను మూడు రోజుల పాటు జరుపుకుంటారు. ఈ సమయంలో తమ ప్రియమైన వస్తువులను త్యాగం చేయమని దేవుడు చెప్పినట్లు ప్రవక్త అబ్రహం(ఇబ్రహీం) తన కుమారుడు ఇస్మాయిల్‌ను త్యాగం(బలి) చేసేందుకు సిద్ధపడతాడు. ఆయన త్యాగానికి మెచ్చిన అల్లాహ్ ప్రాణ త్యాగానికి బదులు ఓ మూగ జీవాన్ని బలి ఇవ్వాలని చెబుతాడు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం బక్రీద్ పండుగ రోజున ఖుర్బానీ ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. అలా బలి ఇచ్చిన మూగజీవాలను మూడు భాగాలుగా చేసి.. అందులో ఓ వంతు పేద ప్రజలకు, రెండో వంతు తమ చుట్టాలకు, మూడో వంతు భాగాన్ని తమ కుటుంబం కోసం వాడుకుంటారు. అందుకే బక్రీద్ పండుగ రోజున ముస్లిలందరూ ఖుర్బానీ ఇస్తారు.

# హర్షవర్ధన్ భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన నాయకులు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 6**

ఒక్కగానొక్క కొడుకు చేతి కందివచ్చే సమయంలో అకస్మాత్తుగా మృతి చెందడంతో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది పెళ్లీడుకొచ్చిన కుర్రోడు మృతి చెందడం పట్ల చూపరు లందరినీ కూడా కంటతడి పెట్టించిన సంఘటన సిఎస్పురం లో చోటు చేసుకుంది సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఊ సా వెంకటేశ్వర్లు తనయుడు హర్షవర్ధన్ 26 సంవత్సరాలు గురువారం రాత్రి మృతి చెందారు విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ జిల్లా నాయకులందరూ కూడా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.కె మాబు కార్యదర్శి వర్గ సభ్యులు పూ నాటి ఆంజనేయులు ఎస్ డి హనీఫ్ జీవి కొండారెడ్డి కంకణాల ఆంజనేయులు సోమయ్య చీకటి శ్రీనివాసరావు ఏం రమేష్ సిపిఎం సీనియర్ నాయకులు వై సిద్దయ్య జాల అంజయ్య జిల్లా కమిటీ సభ్యులు టీజీ రంగారావు కేజీ మస్తాన్ జి బాల నాగయ్య పి సి కేశవరావు కే మాల్యాద్రి బడుగు వెంకటేశ్వర్లు రాయళ్ల మాలకొండయ్య వెల్లంపల్లి ఆంజనేయులు ఉబ్బా ఆదిలక్ష్మి షేక్ గౌస్ బాషా ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె షమ్మీ కంకణాల రమాదేవి, మున్వర్ సుల్తానా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జయంతి బాబు పమిడి వెంకటరావు సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు సిపిఎం నాయకులు ఖాదర్ బాషా తిరుపతి రెడ్డి రత్నారెడ్డి మహేష్ తిప్పారెడ్డి జన విజ్ఞాన వేదిక నాయకులు వి మాలకొండ రెడ్డి వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి మండల వైసీపీ అధ్యక్షులు పాలుగుళ్ల మల్లికార్జున్రెడ్డి కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కదిరి పార్థసారథి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ళ నారాయణరెడ్డి టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు బొబ్బూరి రమేష్ నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ప్రముఖ సిపిఎం పార్టీ నాయకులు హాజరై నివాళులర్పించారు ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో ఊసా కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది.

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 6**

బక్రీద్ పండుగ సందర్భంగా చంద్రశేఖరపురం మండల ముస్లిం సోదరులు సోదరీమణులకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ బడే నాయబ్ రసూల్ (చంద్రపూర్), ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ భాషా, మండల టిడిపి నాయకులు ఆర్ కె వలి ఈద్-ఉజ్-అధా(బక్రీద్ పండుగ) శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవుల్లో త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ ఉద్దేశమని స్వార్థము రాగద్వేషాలను వదిలిపెట్టాలని త్యాగగుణం పెంపొందించుకోవాలని సమైక్యత సమానత్వాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు ఈ ప్రత్యేక సందర్భంలో సామరస్యం ఐక్యత బంధాలను సుస్థిరం చేసుకుని ప్రతి ఒక్కరూ సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరూ సంతోషంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు అల్లాహ్ కృపతో సర్వ మానవళీ సుఖ సంతోషాలతో విరజిల్లాలని ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు ముస్లిం సోదరులు సోదరీమణులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వానికి మంత్రి డోలా కృతజ్ఞతలు

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 06**

విశాఖ సౌత్ రైల్వే జోన్ కి జిఎంను నియమించిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విశాఖ జిల్లా ఇన్ చార్జ్ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ధన్యవాదాలు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల విశాఖ రైల్వే జోన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. విశాఖ సౌత్ కోస్ట్ రైల్వే జోన్ జిఎంగా నియమితులైన సందీప్ మధుకు మంత్రి అభినందనలు తెలిపారు. ఆయన బాధ్యతలు బాధ్యతాయుతంగా నిర్వర్తించి రైల్వేజోన్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. విశాఖ రైల్వే జోన్ వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని, రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంతో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.



# జంతు వధ అక్రమ రవాణా పై దృష్టి సారించాలి

- బక్రీద్ పండుగ సందర్భంగా చేపట్టవలసిన చర్యల పై డి ఆర్ ఓ చిన్న ఓబులేసు సమీక్ష

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 06**

ఈ నెల 7వ తేదీన జరగనున్న పవిత్ర బక్రీద్ పర్వదినం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, అధికారులతో సమావేశమై పవిత్ర బక్రీద్ పర్వదినం సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన వసతులపై సమీక్షించి తగు సూచనలు, ఆదేశాలు జారిచేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధ చట్టం 1977 కచ్చితంగా అమలు చేయడంతో పాటు బక్రీద్ పర్వదినం సందర్భంగా జంతువుల అక్రమ రవాణా, జంతు వధ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని కబేళాలపై, ఆవులు తదితర జంతు అక్రమ రవాణా.. జంతువధలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు అవసరమైన సంఖ్యలో చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం, అవసరమైన సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో



పనిచేసి జిల్లాలో జంతు అక్రమ రవాణా , జంతువధ జరగకుండా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మతపెద్దలు కూడా తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ



సమావేశంలో ఒంగోలు, కనిగిరి ఆర్డిఒలు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి జి పార్థసారధి, డిటిసి ఆర్. సుశీల, పోలీసు, మునిసిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.